## క్లుప్తంగా

### చేలోనే మొలకెత్తిన ధాన్యం



ఎస్.కోట సమీపంలో వర్షానికి తడిసిన పనల నుంచి మొలకెత్తుతున్న ధాన్యం

**శృంగవరపు కోట:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాలకు మండలంలోని కొన్ని ప్రాంతాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. వర్షాలకు ముందు వరి కోతలు చేసిన చోట చేను పొలాల్లోనే ఉండిపోవడంతో తడిసిముద్ద యింది. దీంతో ధాన్యం గింజలు మొలకెత్తు తుం డడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందు తున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని రంగు మారిన, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోకపోతే పూర్తిగా అప్పుల్లో మునిగిపో తామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ముస్తాబైన తెలుగు బాప్టిస్ట్ చర్చి



విద్యుత్ దీపాల అలంకరణలో చర్చి

**గజపతినగరం:** మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి క్రిస్మస్ సంబరాలకు ముస్తాబైం ది. ఫాదర్ శ్యామలరావు ఆధ్వర్యంలో చర్చిని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరిం చారు. క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిం చేం దుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఫాదర్ శ్యామలరావు తెలిపారు.

### భగవద్గీత పుస్తకాల పంపిణీ



భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేస్తున్న మోక్ష విద్య యోగ మందిర్ సభ్యులు

**శృంగవరపుకోట:** స్థానిక మోక్ష విద్య యోగ మందిర్ నిర్వాహకులు షీలా కోటేశ్వరరావు ఆదివారం పట్టణంలోని పలు కాలనీల్లో ఇం టింటికీ వెళ్లి భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీత పఠనం ప్రతీ భారతీయుని కర్తవ్యం కావాలన్నా లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నామని చెప్పారు.పెద్దలతో పాటు ప్రతి ఇంట్లో పిల్లలు భగవద్గీతను చదవాలని కోరా రు. యోగ మందిర్ సభ్యులు పాల్గొన్నారు.

### పి.వి.రావుకు నివాళులు



పి.వి.రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దళిత నేతలు

**వేపాడ:** దళిత సామాజిక కార్యకర్త, మాలమ హానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పి.వి.రావు వర్ధంతిని మండల మాలమహానాడు, దళిత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబే డ్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించారు. పి.వి.రావు చిత్రపటానికి మాలమహానాడు మండల అధ్యక్షు డు దేబార్కి కిరణ్, దళిత నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. దళిత నాయకులు టి.రవికుమార్, అప్పారావు, బంగారయ్య, సత్యారావు, ఎర్రిబాబు, అప్పారావు, తదితరులు పాల్గొ న్నారు.

### 31వ తేదీలోగా బీమా చేయించుకోవాలి

**వేపాడ:** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో భాగంగా రబీ సీజన్ వరి, మొక్క జొన్న, అపరాలు, తదితర పంట లకు రైతులు ఈనెల 31లోగా బీమా చేయించుకోవాలని ఏఓ యశ్వంతరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు తమ బ్యాంకు ఖాతా, ఆధా ర్‌కార్డు, భూమి పాస్‌బుక్ జెరాక్స్, పంట సాగు ధృవీకరణ పత్రం తీసుకుని వెళ్లి మీసేవ కేంద్రా లు, కామన్ సర్వీస్ సెంటర్లు, గ్రామసచివాల యాల్లో కాని ప్రీమియం చెల్లించాలని సూచిం చారు.బీమా చేయించుకుంటేనే పంటకు నష్టం వాటిల్లినప్పుడు ప్రభుత్వం నుంచి పరిహారం అందుతుందని తెలిపారు. రైతులు బీమా పథ కాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.

# తగ్గుతున్న వరి.. పెరుగుతున్న తోటల సాగు

- ఏటా తగ్గిపోతున్న వరి సాగు విస్తీర్ణం
- పెట్టుబడులు పెరగడం, వాతావరణ ప్రతికూల పరిస్థితులే కారణం
- పల్లపు భూముల్లో సైతం నరుగుడు, నీలగిరి సాగుచేస్తున్న రైతులు



లక్కవరపుకోట: కోనమసివానిపాలెంలో మాగాణి భూముల్లో సాగుచేస్తున్న సరుగుడు



లక్కవరపుకోట: తామరాపల్లి పొలాలల్లో సాగులో ఉన్న సరుగుడు తోటలు



లక్కవరపుకోట: జమ్మదేవిపేటలోని పల్లం భూముల్లో సాగు చేస్తున్న నీలగిరి

**లక్కవరపుకోట:** ఒకప్పుడు మెట్టు, పోడు భూము లకే పరిమితమైన నీలగిరి, సరుగుడు తోటల సాగు ఇప్పుడు క్రమంగా విస్తరిస్తోంది. పల్లపు భూముల్లో కూడా రైతులు ఈపంటలను సాగు చేస్తున్నారు.నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వర్షాధారం గా వీటిసాగు రైతులకు అన్ని విధాలా లాభ దాయ కంగా ఉంటోం ది. తక్కువ పెట్టుబడి, ప్రతికూల పరిస్థితులను తట్టుకుని పంట చేతికొచ్చే అవకాశం ఉండడంతో రైతులు ఈపంటలను సాగు చేసేం దుకు ఆసక్తి కనబరు స్తున్నా రు. మూడు నుంచి నాలుగేళ్లలో ఈపంటలు చేతికి వస్తాయి. ఎస్.కోట నియోజక వర్గం లో రైతులు పల్లపు భూము ల్లో సైతం నీలగిరి, సరుగుడు తోట లు సాగు చేస్తు న్నారు. నీలగిరి మొక్కలను ఒక్కసారి నాటితే మూడు నుంచి నాలుగు పంటలు వస్తాయి. ఎక రానికి 30 నుంచి 40 టన్నుల వరకు దిగుబడి వస్తోంది. సరుగుడు ఎకరానికి 50 నుంచి 60 టన్నుల దిగుబడి వస్తోంది. కలపలో రకాల ఆధా రంగా వీటి ధర టన్ను రూ.7వేల నుంచి రూ.10 వేల వరకు పలుకుతోంది. ఈపంటల సాగుకు పెద్ద గా కూలీల ఖర్చు ఉండదు.ఎరువులు, పురుగు మం దుల ఖర్చు కూడా నామమాత్రమే. దీంతో వరి సాగు చేసే రైతులు ఇప్పుడు ఈ పంటలపై మొగ్గు చూపుతున్నారు.

### ఘననీయంగా తగ్గుతున్న వరి సాగు

వరి పంట సాగు ఘణనీయంగా తగ్గిపోతోంది. నారు పోసిన నాటి నుంచి నూర్పులు చేసే వరకు వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తేనే ఎంతో కొం త ఆదా యం రైతుల చేతికి అందుతుంది.సాగు పెట్టుబడి పెరిగిపోవడం, సకాలంలో వర్షాలు కుర వకపోవడం, పంట చేతికి వచ్చే సమయంలో వర్షా లు కురవడం వల్ల నష్టం వాటిల్లడం వంటి పరిస్థితు లు రైతును వరి పంట సాగు నుంచి దూరం చేస్తు న్నాయి. ఎస్.కోట నియోజకవర్గంలోని లక్కవరపు కోట, వేపాడ, జామి, కొత్తవలస,శృంగవరపుకోట మండలాల్లో సుమారు 1,350 చెరువుల కింద గతం లో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 21 వేల హెక్టార్లలో వరి పంట సాగుచేసేవారు. ఈ ఏడాది 17,165 హెక్టార్లలో వరి సాగు చేశారని అధికారులు చెబుతు న్నప్పటికీ, వాస్తవానికి సుమారు 12 వేల హెక్టార్ల లోపే పంట వేశారు. రబీ సీజన్‌కు వస్తే పరిస్థితి మరీ దారుణంగా తయారైంది.ఈ పంటను సాగు చేసేందుకు రైతులు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం కూడా పెట్టుబడి సహాయం అందించక పోవడంతో వరి సాగు రైతులకు భారంగా మారిం ది. గత ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసా పథకం పేరిట పెట్టుబడి సాయం అందించే వారు. ఎస్.కోట నియోజకవర్గంలోని 42,288 మంది రైతు లకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పెట్టుబడి సాయంగా రూ.250 కోట్లు అందించారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఒక్క రూపాయి కూడా అందలేదు.

### వరిసాగు ఖర్చు పెరిగిపోయింది



వరిసాగు పెట్టుబడి ఖర్చు లు ఏడాదికేడాది పెరిగుపో తున్నాయి. వరి పంట ఇప్పుడు అంత లాభదాయ కంగా లేదు. కష్టమే మిగు లు తోంది తప్ప ఫలితం ఉండడం లేదు. పంట చేతికందే సమయంలో తుఫాన్‌లు వస్తుండడంతో నష్టపోతున్నాం. ప్రభు త్వం నుంచి సహాయం అందడం లేదు. గత ప్రభుత్వం పెట్టుబడి సాయంగా ఏడాది రూ.13,500 ఇచ్చేది. ఖరీఫ్ ముగిసి రబీ వచ్చినా ఈప్రభు త్వం ఇంకా పెట్టుబడి సాయం అందిం చలేదు.

– పినిశెట్టి కిష్టప్పదొర, రెల్లిగొరమ్మపేట, ఎల్.కోట మండలం

### సరుగుడు పంట వేశా..



గతంలో సుమారుతొమ్మిది ఎకరాల్లో వరి పండించే వాడిని. వరి సాగు కష్టంతో పాటు పెట్టుబడితో కూడు కున్నది. గతానికి ఇప్పటికీ పెట్టుబడి రెండింతలు పెరిగి పోయింది. ఎరువులు,విత్తనాల ధరలతో పాటు కూలీల ఖర్చు పెరిగింది. కూలీల కొరత కూడా ఎక్కువగానే ఉంది. మా కష్టాన్ని పక్కన పెట్టి సాగు పెట్టుబడికి తగ్గ విధంగానైనా ఆదాయం రావడం లేదు. అందుకే వరి సాగు విస్తీర్ణం తగ్గించేశాం. ఈ ఏడాది మూడు ఎక రాల్లోనే వరి పంట వేశా. మిగిలిన భూమిలో సరు గుడు పంట వేశాం.

– గుల్లిపల్లి అప్పలరాజు,రైతు, శ్రీరాంపురం గ్రామం, ఎల్.కోట

## • పార్సిల్ సర్వీసును వినియోగించుకోండి



ఆర్టీసీ అందిస్తున్న పార్సిల్ సర్వీసును ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ కోరారు. శృంగవరపుకోట ఆర్టీసీ డిపోలో పార్సిల్ సర్వీసులపై ఆదివారం ప్రచారం నిర్వ హించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో 2025 జనవరి19 వరకు ఆర్టీసీలో పార్సిల్, కొరియర్, డోర్ డెలివరీ సేవలకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఏటీఎం (కమర్షియల్ )దివ్య మాట్లాడుతూ విజయనగరం, పలాస, బొబ్బిలి, శ్రీకాకుళం, మద్దిలపాలెం, అనకాపల్లితో పాటు నర్సీపట్నంలో కూడా డోర్ డెలివరీ సదుపాయం కల్పించామ న్నారు. ఆయా పట్టణాల్లో పది కిలోమీటర్ల పరిధి వరకు డోర్ డెలివరీ చేయనున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా 24 గంటల్లో పార్సిళ్లు డెలివరీ చేస్తామన్నారు.అనంతరం సంబం ధిత కరపత్రాలను ఆవిష్కరించారు. – శృంగవరపుకోట

## • రగ్గుల పంపిణీ



గంట్యాడ మండలంలోని నరవ ఏ.ఎం.జి.కాలనీ వాసులకు జిల్లా ఎయిర్ ఫోర్స్ వెటరన్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఆదివారం రగ్గులు పంపిణీ చేశారు. అతిథులుగా హాజరైన సర్పంచ్ పతివాడ భాస్క రరా వు, లేప్రసీ మిషన్ ప్రాజెక్ట్ అధికారి దీప్తి మాట్లాడుతూ పేదలకు చేయూత నివ్వడంలోనే సంతృ ప్తి ఉందన్నారు. సేవాగుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చు కోవాలన్నారు. రామకృష్ణరావు, రమణ, శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు. – గంట్యాడ

## • శంబలనగరిలో సూర్య భగవానుడు



ఎస్.కోట మండలంలోని రాజీపేట ఆశ్రమంలో 1800 కిలోల వేదగాయత్రీ మాత పంచలోహ విగ్ర హం ఉన్న చోట మరో అద్భుతమైన విగ్రహం ప్రతిష్ఠ కానుంది. అదే శ్రీ సూర్య భగవానుని విగ్రహం . 144 కిలోల పంచలోహ విగ్రహం హైదరాబాద్ నుంచి ఎస్.కోటకు ఆదివారం సాయంత్రం చేరుకుం ది. స్థానిక శ్రీ వివేకానంద కళాశాలల వద్దకు ఆశ్రమ ప్రతినిధులు, మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా రాజీపేట ఆశ్రమానికి బయలుదేరారు. దారి పొడవునా మహిళలు ఈ విగ్రహానికి పూజలు చేస్తూ పసుపు నీరు చల్లారు. ఫిబ్రవరి 10న విగ్రహ ప్రతిష్టాపన చేయనున్నామని ఆశ్రమ ప్రతినిధులు తెలిపారు. – శృంగవరపుకోట

# రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



పురిటిపెంటలో వరదనీటిలో ఉన్న వరికుప్పలను పరిశీలిస్తున్న రాములు

**గజపతినగరం:** అల్పపీడనం ప్రభావంతో నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాలకు జిల్లాలో వరి,అప రాల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభు త్వం తక్షణమే రైతులకు పరిహారం ఇవ్వాలని ఏపీ కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాము లు డిమాండ్ చేశారు. పురిటిపెంటలోని సుబ్బసాగ రం,లెంక చెరువు,ఊరచెరువు ఆయకట్టు కింద వర దనీటిలో ఉన్న వరికుప్పలు, నీటమునిగిన అప రాల పంటలను ఆదివారం పరిశీలించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బ తిన్న వరి,అపరాల పంటలకు ఎకరానికి రూ.50వేల చొప్పున రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి పంటనష్టాలను అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ రైతు సం ఘం ఏరియా కన్వీనర్ దాసరి సింహాద్రి, రైతులు దాసరి జానకి రాము,గంట్రేటి రామునాయుడు, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు.

### నేడు మండల సర్వసభ్యసమావేశం

**వేపాడ:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సూర్యనారా యణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే సమావే శానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మం డల అధికారులు హాజరు కావాలని కోరారు.

### కోమటిపల్లిలో రెవెన్యూ సదస్సు నేడు

**దత్తిరాజేరు:** మండలంలోని కోమటిపల్లిలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించను న్నట్లు తహసీల్దార్ విజయభాస్కర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సదస్సుకు రెవెన్యూ శాఖ అధికారులు హాజరవుతారని, రైతులు తమ భూసమస్యలపై అర్జీలు అందజేయవ చ్చని సూచించారు. రైతులు రెవెన్యూ సద స్సును సద్వినియోగించుకోవాలని కోరారు.

### పేకాట శిబిరంపై దాడి..

**నెల్లిమర్ల రూరల్:** మండలంలోని వల్లూరు గ్రామ శివారులో స్థానిక బ్రిడ్జి వద్ద నిర్వహిస్తు న్న పేకాట స్థావరంపై పోలీసులు ఆదివారం దాడులు చేపట్టి ముగ్గురిని అదుపులోకి తీసు కున్నారు. వారి వద్ద నుంచి రూ. 2,510 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టు లో ప్రవేశపెట్టినట్లు ఎస్సై గణేష్ తెలి పారు.

# ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు



చీపురుపల్లి: రామాంజనేయ ఉన్నత పాఠశాలలో గణిత ప్రాజెక్టుల ప్రదర్శన

**చీపురుపల్లి:** గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను స్థానిక రామాంజనేయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆది వారం ఘనంగా నిర్వహిం చారు. రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివా ళులర్పిం చారు. గణితశాస్త్ర ప్రాజెక్టులను ప్రదర్శించారు.



లక్కవరపుకోట: కొట్యాడ హైస్కూల్‌లో రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

**కొట్యాడలో...**

**లక్కవరపుకోట:** మండలంలోని కొట్యాడ హైసూ క్‌ల్‌లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం జాతీ య గణిత దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయుడు గుమ్మిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి విద్యార్థులు పూలమాల లు వేసి నివాళులర్పించారు.

# పొలాల్లో వరదనీటి మళ్లింపునకు చర్యలు



వేంద్రాంలో రైల్వే లైను పనులు చేపడుతున్న చోట పొలాల్లో వరద నీటిలో ఉన్న వరి కుప్పలు



వరదనీటిని మళ్లించేందుకు ప్రొక్లెయినర్‌తో కాలువకు అడ్డగా ఉన్న మట్టిని తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

**బొండపల్లి:** మండలంలోని వేంద్రాం రెవెన్యూ పరిధిలో చేపడుతున్న రైల్వే మూడో లైన్ ఏర్పాటు పనుల వల్ల పక్కనే ఉన్న పంట కాలువ కప్పాడిపో యింది. ఇటీవల కురిసన వర్షాలకు వరదనీరు కాలువలో వెళ్లే మార్గం లేకపోవడంతో సమీపం లోని పొలాల్లోకి నీరు చేరింది.

సుమారు 20 ఎకరాల్లో వరి కుప్పల చుట్టూ వరద నీరు నిలిచిపోయింది. వరద నీటిని కిందికి మళ్లించి, పంటపాడవకుండా ఉండేలా తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం చర్య లు చేపట్టారు. ఇరిగేషన్ అధికారులతో పాటు రైల్వే పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. కాలువకు అడ్డుగా ఉన్న మట్టిని ప్రొక్లెయినర్‌తో తొలగించి నీరును పూర్తిగా కిందికి వెళ్లేలా చేయిం చారు. అలాగే వర్షాల వల్ల వాటిల్లిన పంటనష్టాన్ని అంచనా వేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపి స్తామని తహసీల్దార్ తెలిపారు.

# పోరాటాలకు సిద్ధం కండి



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

**గజపతినగరం:** సమస్యల పరిష్కారం కోసం డప్పు, చర్మ కళాకారులు ఏకతాటిపైకి వచ్చి పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొర్లె శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.పురిటిపెంటలోని పొల్తేరు వారి కల్యాణ మండపంలో మండల డప్పు, చర్మ కళాకారులతో ఆదివారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయని మండిప డ్డారు. దళితులపై జరుగుతున్న హత్యలు, దాడు లు, దౌర్జన్యాలపై, మహిళలపై అత్యాచారాలను సంఘటితంగా ఎదుర్కోవాలన్నారు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాకుండా మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసేం దుకు ప్రయత్నం చేస్తోందని మండిపడ్డా రు.రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించే విధంగా పాలన సాగిస్తుండడం దురదృష్టకరమ న్నారు. కేరళ తరహాలో వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముం దు చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఆరునెలలు గడుస్తున్నా సం క్షేమ బోర్డు ఏర్పాటు కోసం నేటికీ ఒక్క అడుగు కూడా వేయలేదన్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తు న్నాయని, ఉపాధి లేక పల్లెల నుంచి కూలీలు పట్టణాలకు వలసబాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు, ఏపీ కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు, సంఘ నాయకులు గోవింద,రాంబాబు,చింతల దేవుడు తదితరులు పాల్గొన్నారు.

# అంతర పంటలపై ఆసక్తి



గూడపువలసలో కొబ్బరిసాగులో అంతర పంటగా వేసిన అరటిసాగు

- అన్నదాతలకు ఆర్థిక భరోసా

**పూసపాటిరేగ:** ఉద్యానవన తోటల్లో అంతర పం టలు సాగు చేస్తూ రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు. జిల్లాలో తీరప్రాంత మండలాలైన పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో అత్యధికంగా కొబ్బరి సాగ వుతోంది. వాటిలో అంతరపంటగా అరటి, జామి, కోకో మొదలగు పంటలు వేసి రైతులు ఆర్థికంగా ఎదుగుతున్నారు. ఎకరాకు సుమారు రూ. 50 వేల నుంచి 70 వేల రూపాయల వరకు కళ్లజూస్తున్నారు. రెండు మండలాల్లో సుమారు 10 వేల ఎకరాలలో కొబ్బరిసాగు జరుగుతోంది. వాటిలో సుమారు 6,500 ఎకరాలలో వివిధ రకాల అంతర పంటలు సాగు చేస్తున్నారు. తీరప్రాంత గ్రామాలైన చింతప ల్లి, కొణతాలపాలెం, కృష్ణాపురం, చౌడువాడ, రోలు చప్పిడి, చినపతివాడ, పెదపతివాడ, రాయుడుపే ట, రెల్లివలస, కోనయ్యపాలెం, ముక్కాం, చేపలు కంచేరు, దిబ్బలపాలెం, గూడపువలస, ముంజేరు, తదితర గ్రామాలలో కొబ్బరి సాగు చేస్తున్నారు.

**తెగుళ్లకు చెక్..**

ఉద్యానవన సాగులో అంతరపంటలు వేయడం వల్ల భూములకు ఎంతో మేలు జరుగుతుందని ఉద్యానవన శాఖాధికారి జ్యోత్స్న తెలిపారు. అంత రపంటల వల్ల తెగుళ్ల వ్యాప్తి తక్కువగా ఉంటుంద న్నారు. అంతర పంటల కోసం భూములు బాగా దున్నడం వల్ల తెగుళ్లు నివారించబడతాయని చెప్పారు. అలాగే భూసారం కూడా పెరుగుతుందని తెలిపారు.



రెల్లివలసలో కొబ్బరిలో అంతర పంటగా వేసిన అల్లం

### లాభాలు ఆర్జిస్తున్నాం..

కొబ్బరిసాగులో అరటి వేయడంతో లాభాలు ఆర్జిస్తున్నాం. ఒకే భూమిలో రెండు రకాల సాగులు ఏకకాలంలో జరగడం వల్ల నాలుగు డబ్బులు కళ్లజూస్తున్నాం. అంతర పంటల వల్ల భూమి కూడా సారవంతమవుతోంది.

– పి.రామునాయుడు, రైతు, పతివాడ

### అంతర పంటలతో అదనపు ఆదాయం



అంతర పంటలతో అదనపు ఆదాయం సమకూరుతుంది. ఎరువులు, నీటి వృ థా జరగదు. తోటల లో సూక్ష్మ వాతావ రణం ఉంటుంది. కొబ్బరి సాగులో కోకో, జామి అంతర పంటలుగా వేయడంతో లాభాలు వస్తు న్నాయి.

– జ్యోత్స్న, భోగాపురం ఉద్యానవనశాఖ అధికారి